సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 43 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 27.05.2025




## చివరి రోజు పోటెత్తిన

# భక్తజనం

### ముగిసిన సరస్వతీ పుష్కరాలు

కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం చివరి రోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు.

- మన చౌరాస్తా, కాళేశ్వరం



2 లో



## వణికిస్తున్న

# కరోనా

- దేశంలో పెరుగుతున్న కేసులు
- కేరళలో 400 దాటినయ్
- జాగ్రత్త పాటించాలంటున్న వైద్య ఆరోగ్య శాఖ

2 లో



## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై

# స్పెషల్ ఫోకస్

- నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు
- అభివృద్ధి పనులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష

3 లో


వృత్తి విద్య... విజ్ఞానం... ఉద్యోగం...

అధ్యాపకులే యాజమాన్యంగా కార్పొరేట్ స్థాయిలో దిగ్విజయంగా నడిపిస్తున్న...

SSV వొకేషనల్ జూనియర్ కళాశాల

శ్రీ సాయివాణి CO-EDUCATION Courses : MPHW (F), MLT, A&T

సూర్యాపేట రోడ్, HDFC లేదా Union Bank ప్రక్క గల్లీలో, 2వ వీధి కుడివైపున, జనగామ.

Cell : 9032534520, 7989084571, 9550512002, 8919314036

ఆరంభం నుండి అదే సంచలనం - ప్రతి యేటా అదే ప్రభంజనం - అది S.S.V. కే సాధ్యం...

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం S.S.V.కే సాధ్యం.

"ప్రతిభావంతులైన విద్యార్థులను విజేతలుగా నిలపడం అందరికీ సాధ్యం.... కాని ప్రతి విద్యార్థిని విజేతగా నిలపడం S.S.V. కే సాధ్యం"

# దేశంలో పెరుగుతున్న కరోనా



## కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య

**హైదరాబాద్, మన చౌరాస్తా :** దేశంలో మరోసారి కరోనావైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోనా పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది దీని బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1,009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తో పాటు చైనాలోనూ కొవిడ్ 19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్‌కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడిరచిన సంగతి తెలిసిందే.



# చివరి రోజు పోటెత్తిన భక్తజనం

## ముగిసిన సరస్వతీ పుష్కరాలు



**కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం చివరి రోజు కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. - మన చౌరాస్తా, కాళేశ్వరం**



**( కాళేశ్వరం, మన చౌరాస్తా )**

తెలంగాణలో సరస్వతీ నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతీ పుష్కరాలు సోమవారంతో ముగిశాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటున్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సరస్వతీ మాత, శుభానందదేవి అమ్మవారుల దర్శనార్థం లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు.





## కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి

### వరంగల్ ఎంపీ కడియం కావ్య

**హనుమకొండ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధులు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జనగామ, మన చౌరాస్తా :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రెండు దశాబ్దాలుగా ఉద్యమం పాల్గొని, తెలంగాణ ఆవశ్యకతను ప్రజల్లోకి తీసుకువెళ్లి అనేక రకాల ఉద్యమాలను నిర్వహించిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్‌లో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని లేదా డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, రాజీవ్ యువ వికాసంతో ఆర్థిక సాయం, గుర్తింపు కార్డులు జారీ చేసి రూ.25 వేల పెన్షన్ అందించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా నాయకులు మంతెన మణికుమార్, పెద్దజు జగదీష్, ఎనుతల సోమేశ్వర్, మద్దోజు గంగాభవానీ, పండుగ నరేష్, దూసరి శివకృష్ణ, నల్ల వినోద్, గండి నాగరాజు, వంగ భీమ్ రాజ్, ముక్కస్వామి పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా వేసవి శిక్షణ ముగింపు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం జనగామ జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో స్పెషల్ ఆఫీసర్ ఎండబట్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణలో కరాటే, క్లాసికల్ డ్యాన్స్, గేమ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ లలో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ సంతోష్ కుమార్, డ్యాన్స్ మాస్టర్ అక్షయ, ఉపాధ్యాయులు భాస్కర్, దస్తగిరి, సఫియా, సుశీల తదియరులు పాల్గొన్నారు.





# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై స్పెషల్ ఫోకస్



- నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు
- అభివృద్ధి పనులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష



**( వరంగల్, మన చౌరాస్తా )**

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఆదేశించారు. సోమవారం ఆయన ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి వరంగల్ ఎన్ఐటీ అతిథి గృహానికి చేరుకున్న రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. సమీక్షలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కెఎంసి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎంజిఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించాలి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ పనులను పూర్తి చేసి ప్రారంభించాలని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా (జేఎంఐ) కన్వీనర్ కన్నారపు పరుశురాములు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన గ్రీవెన్స్ సెల్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ జనగామ జిల్లా ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని దయా నిలయం హాస్టల్ పక్కన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మాణం చేపట్టారని, కాని అవి మధ్యలోనే ఆగిపోవడంతో ప్రస్తుతం ఆ బిల్డింగ్ శిథిలావస్థలోకి చేరిందన్నారు. నిరుపయోగంగా ఆ భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతుందని వాపోయారు. అధికారులు స్పందించి పెండింగ్ పనులు పూర్తి చేసి మార్కెట్ ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట గొౌంగళ్ల కుమార్ తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ఆయన ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 85 ఆర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

### అధికారులతో సమీక్ష

ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ ఆయా శాఖల జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉప కులాల వారీగా పారదర్శకంగా యువ వికాసం యూనిట్లకు అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని, అధికారులు సమష్టిగా పని చేసి, అర్హులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్‌డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాతృ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## అ'పూర్వ' సమ్మేళనం



**హనుమకొండ, మన చౌరాస్తా :** ఆత్మీయ పలకరింపులు.. ఆలింగనాలు..ఎన్నో జ్ఞాపకాలు.. చిన్నప్పటి మధుర స్మృతులను నె మరువేసుకున్నారు పూర్వ విద్యార్థులు. శాయంపేట మం డలం కొప్పుల గ్రామంలోని శ్రీ విద్యానికేతన్ ప్రాథమిక పా ఠశాల, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుంచి టెన్త్ వరకు చదువుకున్న వారంతా ఆదివారం హన్మకొండ జిల్లా పరకాలలోని లలితా కన్వెన్షన్ వేదికగా ఆ త్మీయ వేడుకలో కలుసుకున్నారు. 25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న వారంతా ఉన్నత చదువులు, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార తదితర రంగాల్లో, వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా చిన్నప్పటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పో యింది. రెండు దశాబ్దాల క్రితం తమ జ్ఞాపకాలు, మధుర స్మృతులు, అనుభవాలనూ, అనుభూతులనూ కలబోసుకున్నా రు. చిలిపి పనులు, అప్పటి ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, ఆనాటి ముచ్చట్లను గుర్తు చేసుకుంటూ మురిసిపోయారు. కాగా, కార్యక్రమానికి హాజరైన గురువులపై పూలు చల్లుతూ ఆప్యాయంగా ఆహ్వానం పలికారు. నాడు తమకు చదువు చెప్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించా రు. నేడు వారు తమకు చెప్పిన విద్యాబుద్ధుల వల్లే తామంతా ప్రస్తుతం ఇలా ఒక్కో రంగంలో రాణిస్తున్నామని, మీ ఆశీర్వాదాలు, తమ తల్లిదండ్రుల ఆశీస్సుల ఉంటే మరింత రాణించి ఊరికి, మంచి పేరు తీసుకొస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆఫీస్ అటెండర్ గా పనిచేసిన జహీర్ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం కోసం ఆ కుటుంబానికి దాదాపు రూ.15 వేల ఆర్థికసాయం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు సత్యనారాయణ, రవీందర్ వినయ్ కుమార్, వాసుదేవ్, వేములపల్లి మొగిలి ఆడెపు ఆనంద్, మంద కొమురయ్య, కాడపాక సామెల్, అడిదెల మోహన్ రెడ్డి, కల్లెపు సమ్మయ్య, కొండేటి శ్రీనాథ్ రెడ్డి, తడుక భిక్షపతి, దాసరి ధనుంజయ, తోట కుమారస్వామి, అలువాల రాములు, పల్లెబోయిన రవి, కర్రు రమేష్, ఆకుతోట శంకర్, బొట్ల సాంబమూర్తి, బొట్ల జంపయ్య తోపాటు అటెండర్ జహీర్ తదితరులకు జ్ఞాపికలు అందజేసి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలిపాక సూర్యప్రకాశ్, తోకల సమ్మిరెడ్డి, ఆకుతోట రాజేందర్, వేములపల్లి రమ, ముప్ప స్వప్న తోపాటు పలువురు పూర్వ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో దౌర్భగ్య పాలన

- రూ.6 కోట్ల మైంటెనెన్స్ బిల్లులు ఇవ్వలేదు
- పథకాలన్ని పోయాయి.. అందాల పోటీలు వచ్చినయ్
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

( జనగామ, మన చౌరాస్తా )

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం మంచినీళ్లు, సాగునీరు, రైతుబంధు, రైతు బీమా, పింఛన్, కళ్యాణి లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు ఇస్తే.. ఇప్పుడున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇవన్నీ పోయాయి.. కేవలం అందాల పోటీలు ఒక్కటే వచ్చిందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రూ.6 కోట్ల మైంటె నెన్స్ బిల్లులు ఇవ్వలేని దౌర్భగ్యమైన పాలన రాష్ట్రంలో కొనసాతుందని తీవ్రంగా విమర్శించారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని జనగామ పట్టణ కేంద్రంతో పాటు జనగామ రూరల్, బచ్చన్నపేట, నర్మెట, తరిగొప్పుల మండలాలకు సంబంధించిన 82 మంది లబ్ధిదారులకు రూ.20.46 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశా రు.ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని సూచించారు. వైద్యం విషయంలో ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ కాకుండా తమ నీలిమ హాస్పిటల్ సేవలు కూడా ఉపయోగించుకోవాలన్నారు. జనగామలో సిటీ స్కాన్ లేకపోతే వచ్చే ప్రయత్నం చేసానని తెలిపారు . రాష్ట్రంలోనే అత్యధికంగా సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి చేసింది జనగామ నియోజక వర్గంలోనేని పేర్కొన్నారు.నియోజకవర్గంలో ఇబ్బంది పడుతున్న వారందరికీ ఏడాదిన్నరగా ఆర్థికంగా



చితికిపోకుండా తన ప్రయత్నం చేస్తున్నా.. మిగితా మూడున్నర సంవత్సరాలు కూడా మీ అందరిని కాపా డుకుంటానని పల్లా హామీ ఇచ్చారు. కేసీఆర్ పదేళ్లలో 11సార్లు రైతుబంధు వేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రూ.6 కోట్ల మైంటెనెన్సు బిల్లులు కూడా ఇవ్వ లేని దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఇదని విమర్శించారు. 2 నెలలు మోటార్లు బంద్ పెట్టి.. ఉన్నా నీళ్లు తెచ్చుకోలేని తెలివి లేని ప్రభుత్వం ఇదన్నారు. 6 కోట్ల పైసల్ లేవు కానీ.. అందాల పోటీలకు మాత్రం పైసల్ ఉన్నా యాట..? ఎంత సిగ్గు పడాలి.. ఈ అందాల పోటీలు ఎవరి కోసం.. ఎందు కోసం వందల కోట్లు ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. విషయాలపై గ్రామాల్లో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ పోకల జమున, మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్ , అనిత, మాజీ ఎంపీపీ మేకల కలింగరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు, ఉల్లేంగుల సందీప్ తదితర నాయకులు పాల్గన్నారు.

## 15 రోజుల్లో సిటీ స్కాన్ సేవలు



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 15 రోజుల్లో సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నా యని కలెక్టర్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిటీ స్కాన్ ఇన్‌స్టాల్‌కి టీఎస్ఐఎండీసీ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందని తెలిపారు. పాత మిషన్ తొలిగించేందుకు బయో మెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. నేటి నుంచి ఆ పనులు మొదలవుతాయని, 15 రోజుల్లో కొత్త మిషన్ అందు బాటులోకి రానుందని పేర్కొన్నారు.



## భూ భారతిలో సర్వేయర్ల ఎంతో పాత్ర కీలకం

### అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

**జనగామ, మన చౌరాస్తా :** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి భూమి హక్కుల రికార్డు చట్టం 2025ను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పేర్కొన్నారు. ఇందులో సర్వేయర్ల పాత్ర కీలకం కానుందన్నారు. సోమవారం జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇం జనీరింగ్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ మెటీరియల్ ను సర్వేయర్లకు అందించి, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లైసెన్సు సర్వేయర్ లుగా శిక్షణ పొందేందుకు ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన జిల్లాకు చెందిన 225 మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరి కీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు. భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుప రిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు. సర్వేయర్లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియో గం చేసుకుని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుంద ని వెల్లడించారు. కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ మన్యంకొండ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 28న మిరాయ్ మూవీ టీజర్




హనుమాన్' మూవీతో తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. ఒక్కసారిగా పాన్ ఇండియా హీరో అయ్యాడు. తెలుగు సూపర్ హీరోగా మారిపోయాడు. దీంతో తన తదుపరి ప్రాజెక్ట్‌లు ఆచితూచి ఎంచుకుంటూ వస్తున్న తేజ, ప్రస్తుతం 'మిరాయ్' అనే చిత్రంలో ఫుల్ బిజీగా ఉన్నాడు. సూపర్ యోధ పాత్ర కోసం మరోసారి కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు తేజ. మనోజ్ మంచు విలన్‌గా, రీతికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, స్పెషల్ గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఇక తాజాగా ఇప్పుడు మూవీ టీం నుంచి అప్డేట్ అయితే వచ్చింది. మే 28న టీజర్ రాబోతున్నట్లు ప్రకటించారు. మిరాయ్ టీజర్ వచ్చిన తర్వాత లెక్క వేరేలా ఉంటుందని టీం హైప్ పెంచేస్తోంది. కాగా ఈ ప్రకటనలో భాగంగా ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తేజ రన్నింగ్ ట్రైన్ పై వెళ్తు కనిపించాడు. ఇక వీరికి తగ్గట్టుగా రానా కూడా మిరాయ్ మీద అంచనాలు పెంచే పనిలో పడ్డారు. కాగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో, 2డీ, 3డీ ఫార్మాట్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.





## పాపం.. అంజలి

హీరోయిన్ అంజలి గురించి పరిచయం అక్కర్లేదు. తెలుగు అమ్మాయి అయినప్పటికి తమిళంలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. టాలీవుడ్‌లో మాత్రం ఎప్పుడూ ఛాన్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. వెంకీ, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు జతకట్టిన.. అవకాశాలు మాత్రం దక్కడం లేదు. ఆమె మంచి నటిగా గుర్తింపు పొందినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజెంట్ ఆమె చేతిలో ఒక్కటంటే ఒక్క తెలుగు సినిమా కూడా లేదు. గీతాంజలి మళ్లీ వచ్చింది, గేమ్స్ ఆఫ్ గోదావరి, గేమ్ ఛేంజర్ లాంటి వరుస ఫ్లాపులు ఆమెకు ఛాన్సులు లేకుండా చేస్తున్నాయి. గ్లామర్ షో చేస్తూ టాలెంట్ ఉన్నప్పటికి.. టాలీవుడ్ దర్శకులు ఆమెను కన్సిడర్ చేయడం లేదు. కానీ..తెలుగు ఇండస్ట్రీ కాదంటున్నా.. తమిళ చిత్ర పరిశ్రమ అంజలికి ఎప్పుడూ ఛాన్సులు ఇస్తూనే ఉంది. రీసెంట్‌గా 'మదగజరాజా'తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ తెలుగమ్మాయి.. ప్రస్తుతం కోలీవుడ్‌లో రెండు సినిమాలు చేస్తోంది. 'ఈగై' తో పాటు-'పరందు పో' అనే మూవీ చేస్తోంది. పరాయి ఇండస్ట్రీ హీరోయిన్స్ ని కోట్లు పెట్టి తీసుకుంటారు.. కానీ తెలుగు టాలెంటెడ్ యాక్టర్స్ ను మాత్రం గుర్తించరు అనే అపవాదు ఎప్పటి నుంచో ఉంది. ఇక అంజలి విషయంలో ఇదే జరుగుతుంది.



### కన్నప్పలో ప్రభాస్ పాత్ర

## అమోఘం

**ప్రమోషన్ కార్యక్రమంలో మంచు విష్ణు**

కన్నప్ప ప్రమోషన్లు జోరుగా సాగుతున్నాయి. జూన్ 27న వస్తున్న ఈ సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభాస్, కాజల్, అక్షయ్ కుమార్, మోమన్ లాల్ కీలక పాత్రల్లో చేస్తున్న సంగతి తెలిసిందే కదా. అయితే ప్రభాస్ పాత్ర గురించి పెద్ద చర్చ జరుగుతోంది. ఇప్పటికే ప్రభాస్ పాత్ర గురించి మంచు విష్ణు రకరకాల కామెంట్లు-చేస్తూ వస్తున్నాడు. తాజాగా ప్రభాస్ పాత్ర కన్నప్పలో ఎంత టైమ్ ఉంటుందో చెప్పి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ఈ సినిమాలో ప్రభాస్ ను అతిథి పాత్ర కోసం తీసుకోవాలని ముందుగా అనుకున్నాం. కానీ తర్వాత 30 నిముషాల వరకు ప్రభాస్ పాత్రను పెంచేశాం. చివరి 50 నిముషాలు ప్రభాస్ ను ప్రేక్షకులు చూసి ఎంజాయ్ చేస్తారు. నాకు తెలిసి ఈ పాత్ర ప్రభాస్ లైఫ్ లో ది బెస్ట్ అవుతుందని నేను అనుకుంటు-న్నాను. పాత్ర అద్భుతంగా వచ్చింది. ప్రభాస్ హైట్, ఫేస్ కట్ అవన్నీ దృష్టిలో పెట్టు-కుని డిజైన్ చేశాం. ప్రభాస్ కు మా నాన్న మోహన్ బాబుకు మధ్య వచ్చే సీన్లు అద్భుతంగా ఉంటాయి. ఇందులో మోహన్‌లాల్ పాత్ర 15 నిమిషాలు, అక్షయ్ కుమార్ 10 నిమిషాలు కనిపిస్తారు. సినిమా మొత్తం3 గంటల 10 నిమిషాలు ఉంటుంది. ప్రభాస్ పాత్ర మూవీపై మంచి ఇంపాక్ట్ చూపిస్తుంది' అంటూ చెప్పారు విష్ణు.

